Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 73 | Friday 14.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 73 | శుక్రవారం 14. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4



WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774


## వల్లభనేని వంశీ....
# అరెస్టు




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైఎస్సార్‌సీపీ కీలక నేత , గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై పోలీసులు కేసు పెట్టారు. పార్టీ కార్యాలయంలో పని చేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ నెల 20న వంశీ దాఖలు చేసుకున్న ముంద స్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రానుంది. అయితే హఠాత్తుగా ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ ఈ కేసుకు, తనకు ఏ సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ ఇచ్చి షాక్ ఇచ్చాడు. రెండు రోజుల క్రితం ఈ కేసుకు సంబంధించి సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. అయితే సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకొనేలా చేశారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో సత్యవర్ధన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. తనను వంశీ అనుచరులు కిడ్నాప్ చేసి బెదిరించి ఫిర్యాదు వెనక్కు తీసుకునేలా చేశారని ఆయన చెప్పారు. దీంతో వల్లభనేని వంశీ ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. సత్య వర్ధన్‌ను ఆ రోజు వంశీ అనుచరులు కారులో కోర్టుకు తీసుకు వచ్చారు. దీనికి సంబంధించి మొత్తం ఐదుగురుపై పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

**వల్లభనేని వంశీ అరెస్ట్‌లో ట్విస్ట్**

కాగా వల్లభనేని వంశీ అరెస్ట్‌లో ట్విస్ట్ నెలకొంది. హైదరాబాద్ రాయదుర్గంలో ఒక అపార్ట్మెంట్‌లో

మిగతా 2 లో

## ఏపీలో ఓ వ్యక్తికి...
# బర్డ్‌ఫ్లూ నిర్ధారణ..!




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఉభయగోదావరి జిల్లాల పరిధిలో లక్షలాది కోళ్లు మృతి చెందుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఓ మనిషికి బర్డ్ ఫ్లూ వైరస్ సోకడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలానికి చెందిన వ్యక్తికి బర్డ్ ఫ్లూ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం ఆ వ్యక్తికి చికిత్స అందిస్తున్నారు. అయితే, ఈ విషయాన్ని వైద్యారోగ్య శాఖ అధికారులు ధృవీకరించాల్సి ఉంది. కాగా, రెండు గోదావరి జిల్లాల పరిధిలో గత కొంత కాలంగా లక్షలాది కోళ్లు మృత్యువాతపడుతున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమైన మృతి చెందిన కోళ్ల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపగా బర్డ్‌ఫ్లూగా తేలింది. తూర్పు గోదావరి జిల్లా కానూరు అగ్రహారం, వేల్పూరులోనూ

మిగతా 2 లో

## అర్హులు అందరికీ గృహాల మంజూరుకు...
# ప్రత్యేక చర్యలు
## : మంత్రి కొలుసు

ఏపీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మురిగిపోయిన రూ.2,378 కోట్ల గృహ నిర్మాణ నిధులు

పీఎంఏవై గ్రామీణ్ క్రింద గత ప్రభుత్వం 1,39,243 లబ్దిదారులను తొలగించిందన్న మంత్రి కొలుసు

గృహ నిర్మాణ నిధులు రూ.3,598 కోట్లను మళ్లించారని వెల్లడి




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : గత ప్రభుత్వ హయాంలో సకాలంలో ఇళ్లను పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ. 2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయని ఏపీ గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గృహ నిర్మాణ నిధులు దాదాపు రూ. 3,598 కోట్లను మళ్లించి నిరుపేదలకు ఎంతగానో అన్యాయం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన తప్పు పట్టారు. నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించడంలో పూర్తి స్థాయిలో విఫలమైన

మిగతా 2 లో

## వల్లభనేని వంశీ మరో...
# తప్పు చేశాడు
## : కొల్లు రవీంద్ర

కక్షపూరిత రాజకీయాలు చేసి ఉంటే నెలలోపు అందరినీ లోపల వేయించేవాళ్లమన్న కొల్లు

చట్టం తన పని తాను చేసుకుపోతుందని వ్యాఖ్య

వంశీ పాపాల పుట్ట బద్దలైందన్న దేవినేని ఉమా



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నుంచి తప్పించుకునేందుకు వైసీపీ నేత వల్లభనేని వంశీ మరో తప్పు చేశాడని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలు పేట్రేగిపోయారని మండిపడ్డారు. కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారని... కక్షపూరితంగా రాజకీయాలు చేయాలనుకుంటే అధికారంలోకి వచ్చిన నెల

మిగతా 2 లో

## ఎవరూ భయపడొద్దు...
# నిలదీయండి..
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు..!



మహబూబాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ప్రజలతో ఓట్లేసి గెలిపించుకొని ఏ పనులు చేయని ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ శ్రేణుల కు మాజీ మంత్రి

మిగతా 2 లో

## ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధితో...
# ఉద్యోగ అవకాశాలు

ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం: నారా లోకేశ్

తైవాన్ అధికారుల బృందంతో మంత్రి నారా లోకేశ్ భేటీ

తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్‌తో మంత్రి చర్చలు

ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరిన మంత్రి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, టెక్స్ టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ సహకారం కోరారు విద్య,

మిగతా 2 లో



## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను...
# మండలిలో ప్రశ్నిస్తాం

ఇలాంటివి రాజకీయాలలో సరికాదు

వల్లభనేని వంశీ అరెస్టుపై బొత్స స్పందన

విశాఖ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు . ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి

మిగతా 2 లో

## వంశీలాంటి వారిని శిక్షిస్తేనే...
# సమాజానికి మంచిది

వల్లభనేని వంశీ ఒక మృగం అన్న సోమిరెడ్డి

వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో చంపేసేవారని వ్యాఖ్య



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : వైసీపీ నేత వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు అరెస్ట్ చేయడం ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది. హైదరాబాద్‌లో వంశీని అదుపులోకి

మిగతా 2 లో

# సంపాదకీయం

## నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రెయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే. ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికస్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తెలుతున్న విషయం.ప్రజాప్రతినిధులప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో నాటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్ణయించింది. ఆ కారణంతో ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని సుప్రీం న్యాయమూర్తులు నిర్ణయించారు. నిజానికి ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పెండింగ్ లో పడడానికి చాలా కారణాలుంటున్నాయి.లోక్‌సభకు తాజాగా ఎన్నికైన 543 మందిలో 46 శాతం అంటే 251 మంది నేరచరితులు ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ ఏడీఆర్ రిపోర్ట్ ఇచ్చింది. ఈ 251 మందిలో 27 మంది ఆల్రెడీ దోషులుగా తేలారు. నేర చరితులు ఇంత భారీ సంఖ్యలో లోక్ సభకు ఎన్నికవడం ఇదే మొదటిసారి అని ఏడీఆర్ చెబుతోంది. అందుకే ఈ సబ్జెక్ట్ హాట్ టాపిక్ గా మారుతోంది. 2014 ఎన్నికల్లో 34 శాతం అంటే 185 మంది, 2009లో 30 శాతం అంటే 162 మంది, 2004లో 23 శాతం అంటే 125 మంది క్రిమినల్ కేసులున్న వారు లోక్‌సభకు ఎన్నికైనట్లు ఏడీఆర్ ఇప్పటికే రిపోర్ట్స్ ఇచ్చింది. సో ఒక ఫ్రేమ్ వర్క్ రావాల్సిన అవసరమైతే కనిపిస్తోంది. మిగితా పనులు వేరు.. చట్టాలు చేసే చట్టసభలు వేరు. అక్కడ చట్టాలను ఉల్లంఘించే వారు ఉంటే సమస్యలు పెరుగుతాయన్నది ప్రజాస్వామిక వాదుల ఆందోళన. మరి ఈ విషయంలో కేంద్రం, ఎన్నికల సంఘం, అత్యున్నత న్యాయస్థానం ఎలా ముందుకు వెళ్తాయి.. విచారణ ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. పోటీ చేసే విషయంలో ఎలాంటి కొత్త రూల్స్ వస్తాయన్నది తేలాల్సి ఉంది.

## ఎవరూ భయపడొద్దు...

ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ముందుకు వెళ్లాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో విజయం మనదేనన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని.. ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు.

**సాగునీరివ్వని దుస్థితిలో ప్రభుత్వం ఉన్నది**

కర్షకులకు కనీసం సాగునీరివ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కర్షకుల వంతెన పనులు ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. తొర్రూరు వంద పడకల ఆసుపత్రికి ఎక్కడికి వెళ్లిందని నిలదీశారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఎక్కడ పోయిందని మండిపడ్డారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇంకా అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తోందని మండిపడ్డారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలువబోతుందన్నారు.

**గ్యారంటీ కార్డులు ఎటుపోయాయి..?**

కాంగ్రెస్ ఎన్నికల్లో పంచిన గ్యారంటీ కార్డులు ఎక్కడ పోయాయని దయాకర్‌రావు ప్రశ్నించారు. 420 హామీల అమలు 420 కింద పోయినట్టేనా? అని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామసభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇన్ని రోజులు చేసినా సర్వేలు.. ఉత్తవైన ఇదేనా ప్రజాపాలన అంటూ ఎద్దేవా చేశారు. కనీసం రైతులకు నీళ్లు ఇచ్చే దిక్కు లేదు ఈ ప్రభుత్వానికి లేదన్నారు. స్థానిక ఎన్నికలు ఉన్నాయనే ఈ ప్రభుత్వం మళ్లీ ప్రజలను పక్క దారి పట్టిస్తుందని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు.

**కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం**

ఈ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్లకు గాళం వేసి పార్టీలో జాయినింగ్ చేసుకుంటున్నారు. పాలనా కాలంలో వెంట తిరిగిన వారు ఇప్పుడు ప్రత్యర్థులుగా మారిపోయారన్నారు. కార్యకర్తలకు ధైర్యం చెప్పేందుకు తిరుగుతున్నానని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని, సంకల్పాన్ని కోల్పోవద్దని పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ.. గత 14 నెలల్లో అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు.

**కాంగ్రెస్ సర్కారు కుప్పకూలడం ఖాయం**

బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించామన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేశామని.. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవేవీ చేతకావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని.. ఈ ప్రభుత్వం ఏ ఒక్క పని చేయడం లేదని మండిపడ్డారు. సర్పంచులకు బిల్లులు ఇవ్వడం లేదని.. వారికి ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ సర్పంచ్‌ల బిల్లులు ఇప్పించే బాధ్యత తనదేనన్నారు. ప్రభుత్వంలో అసమ్మతి పెరుగుతోందని, 25 మంది ఎమ్మెల్యేలు ఒకటయ్యారని, ప్రభుత్వం కూలిపోయేందుకు ఇదే తొలి సంకేతమన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అర్హులు అందరికీ గృహాల మంజూరుకు...




గత ప్రభుత్వం తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గృహ నిర్మాణాలపై కేంద్రం రూ.20,726 కోట్లు రాష్ట్రానికి కేటాయిస్తే, ఆ నిధులను సక్రమంగా వినియోగించుకోకపోవడమే కాకుండా ఇళ్లను సకాలంలో పూర్తి చేయకపోవడం వల్ల దాదాపు రూ.2,378 కోట్ల కేంద్ర నిధులు మురిగిపోయాయన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో 2018 లో ఆవాస్ సర్వే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి పీఎం గ్రామీణ్ - 1.0 క్రింద 3,18,987 మంది లబ్దిదారులను గుర్తించి కేంద్ర వెబ్ సైట్ లో ఫీడ్ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని అంతా వక్రీకరిస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రవర్తించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు.

**అర్హులు అందరికీ శాశ్వత గృహ వసతి**

వచ్చే ఐదేళ్లలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి శాశ్వత గృహ వసతి కల్పించాలనే దృఢనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందని చెప్పారు. పీఎం గ్రామీణ్- 1.0 పథకం వాస్తవానికి ఈ ఆర్థిక సంవత్సరాంతానికి పూర్తి కావాల్సి ఉందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఆ పథకాన్ని 2025 డిశంబరు వరకూ పొడిగించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద తమ ప్రభుత్వం 1.15 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.35 లక్షల గృహాల్లో 1.50 లక్షల గృహాలను ఈ జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా పీఎం గ్రామీణ్ - 2.0 పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం క్రింద లబ్దిదారులను గుర్తించే సర్వే ఇప్పటికే మొదలైందని, ఇప్పటి వరకూ 11,600 లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద కేంద్రం నుండి దాదాపు 5 లక్షల గృహాలను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 50 వేల గృహాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ మార్చి నెలాఖరు నాటికి మరో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయించుకోవాలనే లక్ష్యంతో లబ్దిదారులు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్...



ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్. ఉండవల్లి నివాసంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్‌తో నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ తయారీ రంగాల్లో తైవాన్ అగ్రగామిగా ఉంది. సమావేశంలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తైవాన్ తీసుకొచ్చిన పాలసీలు, తీసుకున్న చర్యల గురించి నారా లోకేశ్ తైవాన్ ప్రతినిధుల బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, అనుమతుల దగ్గర నుండి ఉత్పత్తి ప్రారంభం వరకూ ప్రభుత్వం నుండి అందిస్తున్న సహకారం గురించి మంత్రి వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పద్ధతిలో కంపెనీల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పలు ఉదాహరణలతో వివరించారు. 2014-19 వరకూ తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి కల్పించిన మౌలిక సదుపాయాలు, అక్కడ ఏర్పాటైన అనేక కంపెనీలు తద్వారా వేలాదిగా యువతకు లభించిన ఉద్యోగ అవకాశాల గురించి తైవాన్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే వీటిని ప్రాధాన్యత రంగాలుగా గుర్తించి పని చేస్తున్నామని నారా లోకేశ్ అన్నారు. తైవాన్‌లో ఉన్న అనేక కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే ప్రణాళికలతో ఉన్నాయని, ఆ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. ఆయా కంపెనీలు సులభంగా కార్యకలాపాలు ప్రారంభించే విధంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ ప్రత్యేక పార్కులు ఏర్పాటుకు సహకరించాలని మంత్రి కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్ రంగాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తైవాన్ బృందం తెలిపింది. ఈ సమావేశంలో తైపేయి ఎకనామిక్ అండ్ కల్చరల్ సెంటర్ ఇన్ చెన్నై డైరెక్టర్ జనరల్ రిచర్డ్ చెన్, నెక్సస్ ఇండో కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఎరిక్ చాంగ్, ఏపీ ప్రభుత్వం తరపున ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్

# ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రముఖ దిగ్గజ ఐటీ కంపెనీ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నది. ఏఐ రంగంలో కొత్తగా రూ.15వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. అలాగే రాష్ట్రంలో 1.2లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు మూడు కొత్త కార్యక్రమాలను ప్రారంభించ నున్నది. అడ్వాంటేజ్ తెలంగాణ కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభించనున్నది. దాంతో దాదాపు 50వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది. ఏఐ ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. 20వేల మంది నిపుణులకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షన ఇస్తుంది. ఏఐ-సీఓఈని ఏర్పాటు చేసి ఏఐ గవర్న్ ఇనిషియేటివ్ పేరుతో 50వేల మంది అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ తదితర కీలక రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులు రెట్టింపు చేస్తామని ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్‌కు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. హైదరాబాద్‌లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్‌తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయి గా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్‌గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారిందన్నారు. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని.. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ...

వంశీ ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఆ సమాచారం మేరకు గురువారం తెల్లవారు జామున అక్కడకు పోలీసులు చేరుకున్నారు. పోలీసులను చూసి వెంటనే డ్రస్ మార్చుకొని వస్తానని చెప్పి లోపలికి వెళ్ళారు. లోపలనుంచి బ్లూ మీడియాకు ఫోన్ చేసి పిలిపించారు. బ్లూ మీడియా చానల్స్ వచ్చిన తరువాత వంశీ బయటకు వచ్చారు. దీనితో పోలీసులు బిత్తరపోయారు. మరికొంతమంది వైఎస్సార్‌సీపీ నేతలకు కూడా వంశీ ఫోన్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. దీనిపై కూడా కేసు నమోదు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. వంశీ తీరుపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీని అరెస్టు చేసి విజయవాడకు తీసుకువస్తున్నారు.

**పలు సెక్షన్లపై కేసులు..**

వల్లభనేని వంశీపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశ్నారు. %దీచీూ% సెక్షన్ 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా పెట్టారు. వంశీని గచ్చిబౌలి నుంచి విజయవాడ తరలిస్తున్న ఏపీ పోలీసులు.. అతని ఇంటికి నోటీసులు అంటించారు.

## వల్లభనేని వంశీ మరో...

రోజుల్లోనే అందరినీ లోపల వేయించేవాళ్లమని రవీంద్ర అన్నారు. ఒక నాయకుడు క్యాసినో పెట్టి, నోరుంది కదా అని బూతులు తిట్టాడని... మరో నాయకుడు కట్టుకున్న భార్యనే బియ్యం స్కామ్ లో ఇరికించాడని... ఇంకో నాయకుడు టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాడని... ఇలాంటి చర్యలను ఉపేక్షించాలా? అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ... ఫిర్యాదు చేసిన వ్యక్తినే కిడ్నాప్ చేసి తప్పుడు సాక్ష్యాలు చెప్పించారని మండిపడ్డారు. వంశీ వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డాడని అన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో ఫోన్ లో మాట్లాడారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వంశీ పాపాల పుట్ట బద్దలైందని అన్నారు.

## వంశీలాంటి వారిని శిక్షిస్తేనే...

తీసుకున్న పోలీసులు విజయవాడకు తీసుకొస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల వాహన శ్రేణి నందిగామ వరకు వచ్చింది. మరో అరగంటలో వీరు విజయవాడకు చేరుకుంటారు. వంశీ అరెస్ట్ నేపథ్యంలో గన్నవరంలో భద్రత కట్టుదిట్టం చేశారు. పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు, వంశీ అరెస్ట్ అంశంపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వంశీ మనిషి కాదని, ఆయన ఒక మృగమని అన్నారు. వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే చంపేసేవారని... ఇక్కడ కాబట్టి బతికిపోయాడని చెప్పారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే వ్యక్తి వంశీ అని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సమయంలో కూడా వంశీ డ్రామాలు ఆడాడని... డ్రెస్ మార్చుకుంటానని లోపలకు వెళ్లి ఫోన్లు చేసి, అల్లర్లకు పాల్పడాలని అనుచరులకు చెప్పాడని సోమిరెడ్డి మండిపడ్డారు. గన్నవరం టీడీపీ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేశారని, కార్లు తగులబెట్టారని, మనుషులను చంపేందుకు కూడా యత్నించారని అన్నారు. కేసు పెట్టిన కంప్యూటర్ ఆపరేటర్ ని భయపెట్టాడని చెప్పారు. వంశీ బతుకు ఇప్పుడు బయటపడిందని అన్నారు. ఇలాంటి వారిని శిక్షిస్తేనే సమాజానికి మంచిదని అన్నారు. వంశీతో పాటు మరో నాలుగు మృగాలను కూడా అరెస్ట్ చేయాలని చెప్పారు.

## ఏపీలో ఓ వ్యక్తికి...




ఓ కోళ్లను నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపగా.. బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయ్యింది. ఈ క్రమంలో అధికారులు అగ్రహారం పరిధిలోని రెడ్‌జోన్‌గా ప్రకటించారు. మరో వైపు బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయ్యిన ప్రాంతంలో చికెన్ దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను...



ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు.,. నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు.

**సిట్ నివేదికను బయట పెట్టాలి..**

రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ఫైల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. మండలిలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

## శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు.....
# మాజీమంత్రి రోజాకు ఆహ్వానం



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 13: పులిచెర్ల శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట , గోపుర మహా కుంభాభిషేకానికి ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి ఆర్కే రోజాను ఆహ్వానిస్తూ ఆలయ ధర్మకర్త జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ మాజీ చైర్మన్ గోటూరి మురళీమోహన్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ మోహన్. మహేశ్వర్ రెడ్డి. నిరంజన్ రెడ్డి. రామ్ కుమార్ రెడ్డి. శ్రీధర్. కుమార్ రెడ్డి. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన......
# ప్రత్యేక అధికారిణి చిట్టెమ్మ



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లి. కావేటి గారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను గురువారం మండల ప్రత్యేక అధికారిణి చిట్టెమ్మ తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యా బోధన. మౌలిక వసతులు. మధ్యాహ్నం భోజనం పథకం అమలు తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి చిట్టెమ్మ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు బోధనలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం ఎల్లంకి వారి పల్లి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలో సౌకర్యాలు వసతుల గురించి పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సిద్ధరామయ్య ,పోకల తాతయ్య, హెచ్ఎంలు మంజు వాణి, హరి శంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, సి ఆర్ పి యూసఫ్, మహమ్మద్, మునీర్ అహ్మద్, అంగన్ వాడి కార్యకర్త షమీం తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురు వారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 31 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్ర శేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి,సీనియర్ రిపోర్టర్ బాలసుబ్రమణ్యం,వెంకటరమణ యాదవ్, ఉదయ్, హేమంత్ కుమార్,దినేష్,ప్రదీప్ కుమార్, మనీ,ముని చంద్ర,సాయి,చందు,వెంకట ముని,రవిచంద్ర, నాగరాజు,ధ్రువ కుమార్, వీర మహిళలు,శారద,బత్తేమ్మ, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన.....
# మెగా మెడికల్ క్యాంప్..



వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 13: వి.కోట మండలం,వి.కోట బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో , ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా, బిగ్ టివి ఆధ్వర్యంలో కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్, అండ్ హాస్పిటల్, వారి సౌజన్యంతో, గురువారం రోజు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది, ఇందులో భాగంగా, అనేకమంది ఈ చిబిరంలో వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు, డాక్టర్లు వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు, ఈ కార్యక్రమానికి మండల టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజు కాలువ ఆక్రమణలపై చర్యలు





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: రాజు కాల్వ పరిధిలో ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. గురువారం కుప్పం మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. మున్సిపల్ పరిధిలోని వడ్డీ చెరువు నుంచి ప్రారంభమైన ఈ పరి శీలన పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ఎక్కడైనా ఆక్రమణలు చోటుచేసుకున్నాయా అని క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. 19వ వార్డు నుండి పట్టణంలోని పలు ప్రాంతాలు సందర్శించిన అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రధానంగా రాజు కాలువ పరిధిలో ఇంటి నిర్మాణాలు, లేఅవుట్లలో కూడా కాలువ పరిధిలోని భూమిని ఆక్రమించి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలని కోరారు. ఇంటి నిర్మాణాలు కాలువను వదిలేసి నిర్మాణాలను చేపట్టుకో వాలన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో సర్వే అధి కారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు బాసటగా కూటమి ప్రభుత్వం

## సిడాప్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి...
## క్యూ.ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం
## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తోందన్నారు. దేశంలోని అతి పెద్ద నైపుణ్య శిక్షణ సంస్థగా పేరొందిన "సీడాప్" అనే సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశ గా ముందుకు సాగుతుందన్నారు. ఉపాధి, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాల ను నిర్వహించడం ద్వారా ప్రతిపేద గ్రామీణ కుటుంబానికి వ్యవస్థీకృత రంగంలో ఉపాధి అవకాశాన్ని కల్పించాలన్నదే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమ న్నారు. ఈ నేపథ్యంలోనే సొసైటీ ఫర్ ఎంప్లొయ్మెంట్ జనరేషన్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్( సీడాప్) సంస్థలో 18 నుంచి 35 ఏండ్ల వయసు కలిగిన నిరుద్యోగ యువత ఉపాధి కోసం క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపాధి పొందేందుకు అవకాశం కల్పించార




ని ఆయన పేర్కొన్నారు. ఈ సదా అవ కాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.

# ఘనంగా బిజెపి కార్యకర్తల సమావేశం



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని సరస్వతీ ఆడిటోరియం నందు గురువారం నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల సమావేశాన్ని అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పాల్గొన్నారు. నూతనంగా తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సామంచి శ్రీనివాసులుని కోలా ఆనంద్ ఘనంగా దేవస్థాన శేషవస్త్రం కప్పి, గజపూలమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ మాట్లాడు తూ బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ , బిజెపి నాయకుల సహకారంతో తాను తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనని తెలియజేశారు. తాను కూడా 24ఐ7 కోలా ఆనంద్ లాగ ప్రజలకు అందుబాటు లో ఉంటానన్నారు. ఈనెల 18 వ తేదీన తిరు పతిలో ఛక్రీ హెూటల్ నందు నిర్వహించే మండల అధ్యక్షులు సమావేశానికి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ వస్తున్నారని ఆ సమావేశాన్ని జయప్రదం చేయడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని బిజెపి నాయకులంతా కృషి చేయాలని కోరారు. తదుపర కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి కోసమే శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 294 పోలింగ్ బూత్ కమిటీలను మరియు 5 మండలాల కమిటీలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని విజయపథంలో ముందుకు తీసుకు పోవాలని కోలా ఆనంద్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ఎస్వీ రమణ, బీడీ బాలాజీ, కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్, బగీర్తి వెంకటేష్, గరికపాటి రమేష్, కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, చిలకా రంగయ్య, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, రాఘవులు, నారాయణ, తిమ్మీళ్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడలు కట్నం తేలేదని ...
# కొడుకు కోడలు ఇద్దరిని బయట గెంటేసిన అత్త మామ

## తల్లీదండ్రులుపై కొడుకు కోడలు ఫిర్యాదు!– కోడలికి విడాకులు ఇవ్వాలని ఒత్తిడి
## ఆస్తిలో వాటా ఇవ్వమని బెదిరింపులు

పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: పలమనేరు కట్టుకున్న భార్యకు విడాకులు ఇవ్వాలని, లేని పక్షంలో తమ ఆస్తిలో చిల్లి గవ్వ కూడా ఇచ్చేది లేదని తమ కొడుకుకు ఆ తల్లిదండ్రులు బెదిరింపు లకు పాల్పడిన సంఘటన గురువారం వెలుగు చూసింది. ఈమేరకు రూరల్ మండలం కొలమాసన పల్లె పంచా యతీ అయ్యంరెడ్డిపల్లెకు చెంది న బాధితులు మోహన్,ప్రేమ దంపతులు మాట్లాడుతూ సుమారు నాలుగు సంవత్స రాల క్రితం అయ్యంరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వెంకటేష్,ఆదెమ్మ ల తనయుడు మోహన్ కు వి.కోట పంచాయతీ కరిప్పల్లె గ్రామానికి చెందిన చంద్రప్ప, శాంతమ్మ ల కుమార్తె ప్రేమను పెద్దల సమక్షంలో అన్ని లంచనాలతో పాటు సంప్రదాయ పద్దతిలో వివాహం జరిపించారు. వివాహం అనంత రం నాలుగు సంవత్సరాల సంసార జీవితం లో మోహన్,ప్రేమ లకు ఒక సంవత్సరం వయస్సు గల కుమార్తె కూడా కలదు. అయితే ఏమయ్యిందో ఏమో కానీ వివాహం జరిగినప్పటి నుండీ తమ తల్లిదండ్రులు నన్ను,నా భార్యతో విడాకులు ఇప్పించాలని పదే,పదే వేధిస్తున్నారని బాధితుడు మోహన్ ఆరోపించారు. ఈనేపథ్యంలో రెండురోజుల నుండీ




ఇంటిలో నుండీ నా భార్యా,బిడ్డను బయటకు గెంటేసారు. పైగా రాత్రి సమయంలో చలికి గజగజ వణుకుతున్నా కరుణించలేదని భాదితుడు మోహన్ వాపోయారు. బాధితురాలు ప్రేమ మాట్లాడుతూ వివాహ సమయంలో తనకు పుట్టింటి వారు ఇచ్చిన నగలను మా అత్తమామలు అడిగితే నేను ఇవ్వలేదని కక్షకట్టి మొదటి నుండీ తనను వేధిస్తున్నట్లు ఆమె ఆవేదన చెందారు. కావున తమ తల్లిదండ్రులను పిలిపించి నాకు,నా భార్యబిడ్డకు న్యాయం చేయాలని భాదితుడు కోరారు.

# నడిరోడ్డులో కరెంటు స్థంభం.



వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: నిత్యం వాహణ రాక పోకలకు లకు ఆటం కం పొంచి ఉన్న ప్రమాదం,సంబంధిత అధి కారులు స్పందించాల ని విన్నపం.. వి.కోట అంబేద్కర్ సర్కిల్ పేర్ణం బట్ రోడ్డులో ఈ కరెంటు స్థంభం రోడ్డు పైనే నిలబడి వుంది. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా, ఉదాసీన రీతికి సాక్ష్యంగా, నేనున్నాని వేల మంది ప్రయాణికుల తుపుక్.. తుపుక్.. మని వూంచి శాపనార్థలకు నిర్జీవ నిలువెత్తు సాక్ష్యంగా నేనున్నాన ని.... ఈ కరెంటు స్థంభం చెబుతుంది. ఇక నైనా నాపై దయ తలసి నా సంబంధిత అధికారులు నాపై శ్రద్ధ తీసుకొని రోడ్డు ప్రక్కకు తొలగించి నా సేవలను వినియోగించు కోవాలని కోరు తున్నాను ఇట్లు మీ విద్యుత్ స్తంభం.

## పి.డి.యస్ యు విలీన సభను.....
## జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరణ




శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 13: శ్రీకాళహస్తి 1974 అక్టోబర్ 12న హైదరా బాద్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు తన 50 ఏళ్ల అర్ధ శతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుపు కుంది. 2013లో రెండుగా చీలిన పిడిఎస్ యు, ప్రస్తుతం రెండు కార్యవర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామని. జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం శ్రీకాళహస్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దా పోస్టర్లు ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు డివిజన్ నాయకుడు. మణి మాట్లాడుతూ పిడిఎస్ యు సంఘం చరిత్ర లో ఇదిక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పా టున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశం లో బలమైన బలమైన విద్యార్థి ఉద్యమా న్ని నిర్మిస్తామన్నారు. దేశంలో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయిందన్నారు. యూజీసి నియమ నిబంధనలను తమకు అనుకూ లంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులుగా నిలయాలుగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. కావున నెల్లూరు నగరంలో 14న జరిగే పిడియస్ యు సంస్థల విలీన సభకు విద్యావంతులు మేధావులు విద్యార్థులు యువత ప్రజాస్వా మ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో మణి. ప్రశాంత్. బాలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన......
# ప్రజా సమస్యల పరిష్కార వేదిక
## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 13: కుప్పం పట్టణం ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం




విజయవంతంగా ముగిసింది. గురువారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం లోని నాలుగు మండలాల నుండి ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. మొత్తం 98 వినతి పత్రాలు అందినట్టు అధికారులు తెలిపారు. వీటిని పరిశీలించిన అధికారులు వినతి పత్రాలను కేటాయిస్తూ, సమయం మించకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, కడాపిడి, వికాస్ మరమ్మత్, డి.ఎస్.పి పార్థసారథి , ఆర్డీవో శ్రీనివాసర రాజు, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# కడప పర్యటనకు వైయస్ జగన్

కడప ,ఫిబ్రవరి 13: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్ కడప పర్యటన చేయనున్నారు శుక్రవారం ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి కడప చేరుకుంటారు, అక్కడ నుండి ఉదయం 11 గంటలకు మేడా రఘునాథ్ రెడ్డి కన్వెన్షన్లో ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించనున్నన్నారు. అనంతరం అక్కడి నుంచి బెంగళూరు బయలుదేరి వెళతారు.

## విద్యార్థినులకు కంటి అద్దాల పంపిణీ



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 13: కుప్పం పట్టణంలోని బాలిక



ఉన్నత పాఠశాలలో కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థినులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ అధ్యక్షులు పిఎస్ మునిరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ అంధత్వ నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ కంటి చూపును పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించాలని......

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: అన్నమయ్య జిల్లా పీలేరు అక్రమ నిర్మాణాల తొలగింపును స్వయంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికా రులను ఆదేశించారు. గురువారం ఉదయం పీలేరు లోని నాగిరెడ్డి కాలనీలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కడుతున్న నిర్మాణాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తనిఖీ చేసి అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించారు. నిర్మాణాలను తొలగించే భూమి ఎన్నో సంవత్సరాల నుండి తమ ఎంజాయ్మెంట్ లో ఉందని బాధిత వ్యక్తులు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా బిపిఎల్ కు చెందిన వ్యక్తులు మరియు బిపిఎల్ కు చెందని వ్యక్తులకు ప్రభుత్వం వారు జారీ చేసిన నియమ నిబంధనలకు లోబడి సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు. అనంతరం జెసిబి తో అక్రమ కట్టడాలను తొలగించడాన్ని స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం పీలేరు-తిరుపతి రహదారి పక్కన కట్టిన మరో నాలుగు అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించి, జెసిబి తో తొలగించడాన్ని స్వయంగా పర్యవేక్షించారు. అక్కడనుండి పీలేరులో ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించిన మరో ప్రాంతాన్ని సందర్శించి తహసిల్దార్ కు మరియు డిప్యూటీ తాసిల్దార్ కు తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పీలేరు మండలం, తలుపుల గ్రామపంచాయతీ పరిధిలో ఉలవల గంగమ్మ గుట్ట పైన ప్రభుత్వ, గయాలు మరియు అటవీ భూములలో (సర్వే నెంబరు 1960, 2360/2,2361/10,11) చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆర్డీవోను మరియు తాసిల్దార్ ఆదేశించారు. జెసిబి తో అక్రమ నిర్మాణాన్ని తొలగించడాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోవాలని పీలేరు తాసిల్దారును ఆదేశించారు. అనంతరం పీలేరులోని కోటపల్లి ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆర్డిఓ ను మరియు తహసీల్దారును ఆదేశించి, నిర్మాణాల తొలగింపును స్వయంగా పర్య వేక్షించారు. ఈ పరిశీలనలో రాయచోటి డివిజన్ ఆర్డిఓ శ్రీనివాస్, పీలేరు తాసిల్దార్ భీమేశ్వరరావు, పీలేరు డిప్యూటీ తాసిల్దార్ రెడ్డప్ప రెడ్డి, సర్వే శాఖ అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృపాలక్ష్మిని సన్మానించిన నూతనంగా...

## నియమితులైన మండల అధ్యక్షులు



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 13: నియోజకవర్గ ఇన్చార్జి కృపాలక్ష్మిని సన్మానించిన నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నూతనంగా నియమితు లైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురువారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి సాలువ పుష్పగుచ్చం తో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ఆశీస్సులతో తమను మండల అధ్యక్షులుగా తిరిగి మళ్లీ నియమించడంతో రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, 2029 ఎన్నికల్లో గంగాధర్ నెల్లూరు గడ్డపై వైయస్సార్ పార్టీ జెండా తిరిగి ఎగురవేస్తామని తెలిపారు.

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...

గుంటూరు : మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది. మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు. తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ. రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్క లకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది.30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు.

## బెజవాడ మెట్రో అడుగులు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబంధించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్-1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాఅల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది.

## మహిళల కోసం...


## వర్క్ ఫ్రమ్ హోమ్...

### జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రెండు వారాలు 2.64లక్షల లావాదేవీలు- 54.73లక్షలు వసూళ్లు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర వాట్సాప్ సేవలు రికార్డు సమయంలో లక్షల లావాదేవీలు నమోదయ్యాయి. జనవరి 30న ఏపీ ప్రభుత్వం వాట్సాప్ మనమిత్ర సేవల్ని ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వంతో గత ఏడాది అక్టో బర్‌లోనే మెటా ఒప్పందం చేసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవల్ని మనమిత్ర ద్వారా నేరుగా వాట్సాప్‌లోనే అందిస్తోంది. ఇందుకోసం ఏపీలో ప్రత్యేక సర్వర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు.వాట్సాప్ మనమిత్ర సేవల్ని ప్రారంభించిన రెండు వారాల్లోనే 2.64లక్షల లావాదేవీలు జరిగినట్టు ఆర్టీజీఎస్ సీఈఓ కార్యదర్శుల సమావేశంలో వెల్లడించారు. ఈ లావాదేవీల ద్వారా రూ.54.73లక్షలు వసూలైనట్టు చెప్పారు. భవిష్యత్తుల్లో ఈ లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతాయి. ఏపీలో ఉన్న ఐదు కోట్ల కుటుంబాల ప్రతి సేవను వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. తద్వారా మెటాకు నిత్యం లక్షల సంఖ్యలో లావాదేవీలు జరిగే అవకాశం లభిస్తుంది. మెటా ట్రాన్సక్షన్ ట్రాఫిక్, పేమెంట్ గేట్‌వే చెల్లింపులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లావాదేవీల ద్వారా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లభించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చు.రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అధికారులకు సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు.వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నదం కావాలన్నారు.ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వస్తి పలికి, అసలు వాళ్లు ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు.వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చంద్రబాబు చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు.వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్




అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి.అత్యధికంగా విద్యాశాఖలో 82,938 లావాదేవీలు జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ కోరారు.వాట్సాప్ ద్వారా అందిస్తున్న పౌర సేవల రూపంలో లక్షల సంఖ్యలో లావాదేవీలు నమోదు అవుతున్నాయి. వివిధ రకాల పౌరసేవలకు సంబంధించిన నగదు చెల్లింపులు కూడా అయా సంస్థల పేమెంట్ గేట్‌వేల నుంచి జరుగుతాయి. ప్రస్తుతం మన మిత్ర సేవల్ని వాట్సాప్ మాత్ర సంస్థ మెటా ద్వారా జరుగుతాయి. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పేమెంట్ గేట్‌వేల రూపంలో నిర్వహణ ఛార్జీలు, కన్వేయన్స్ ఫీజులు, నగదు నిల్వలతో పాటు పేమెంట్స్‌రూపంలో ట్రాన్సక్షన్స్ భవిష్యత్తులో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఏపీలో అందిస్తున్న సేవలు పూర్తి ఉచితమని మెటా ప్రకటించింది. పౌర సేవల కోసం నగదు చెల్లింపులు విషయంలో వసూలు చేసే ఫీజులు, ఛార్జీలపై స్పష్టత రావాల్సి ఉంది.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036